బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు పెద్ద ఎత్తున హాజరైన రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు

నల్లగొండ జనసంద్రం

నీలగిరి/నల్లగొండ, జనవరి 28 : కాంగ్రెస్ సర్కార్‌పై సమరశంఖం పూరిస్తూ రైతుల పక్షాన నిర్వహించిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాతో నల్లగొండ పట్టణం జనసంద్రంగా మారింది. సోమవారం సాయంత్రానికే ధర్నాకు సంబంధించిన కటౌట్లు, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు, తోరణాలతో పట్టణం గులాబీ మయంగా మారింది. ఇక మంగళవారం ఉదయం 9 గంటల నుంచే ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి తరలివస్తున్న రైతులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులతో సందడిగా మారింది. క్లాక్‌టవర్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు, ఎన్జీ కాలేజీ వరకు, రామగిరి వరకు, డీఈఓ కార్యాలయం వరకు నలువైపులా ధర్నాకు వస్తున్న వారే దర్శనం ఇచ్చారు. ముఖ్యంగా రైతుల్లోనూ యువ రైతులతో పాటు సాధారణ యువత కూడా పెద్ద సంఖ్యలో తరలిరావడం విశేషం. ప్రభుత్వ ఒత్తిడితో ఈ నెల21న ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడం కూడా పార్టీ శ్రేణులు మరింత కసిని పెంచింది. దీంతో మరింత పట్టుదలతో ధర్నాకు కదలివచ్చినట్లు చర్చ జరిగింది. ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలో రైతులకు జరుగుతున్న అన్యాయాలపై నిర్వహించిన మహాధర్నా గ్రాండ్ సక్సెక్ కావడంతో పార్టీ శ్రేణుల్లోనూ నూతనోత్తేజం నెలకొంది. యువనేత కేటీఆర్‌తో పాటు ర్యాలీలోనూ పెద్దసంఖ్యలో యువత కదం తొక్కింది. ఎన్జీ కాలేజీ నుంచి క్లాక్‌టవర్ సెంటర్‌కు చేరుకోవడానికి సమయం పట్టింది. భారీ ఎత్తున గులాబీ పూలు చల్లుతూ స్వాగతం పలికారు. కేటీఆర్ ఓపెన్ టాప్ నుంచి అభివాదం చేస్తూ ముందుకు సాగుతుంటే క్లాక్‌టవర్ సెంటర్ చుట్టూ ఉన్న బిల్డింగ్‌లపై నుంచి పట్టణ ప్రజలు, ఉద్యోగస్తులు, వ్యాపార వర్గాలు ప్రతివాదం చేస్తూ అభిమానం చాటుకున్నారు. క్లాక్‌టవర్ సెంటర్‌కు చేరుకున్న కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి డైరెక్షన్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి ప్రత్యేకంగా రూపొందించిన బత్తాయిలతో కూడిన గజమాలను క్రేన్‌తో అలంకరించి అభిమానాన్ని చాటుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలపై రైతులు ప్లకార్డులు ప్రదర్శించారు. జై కేసీఆర్.. జై తెలంగాణ అంటూ పార్టీ శ్రేణులు నినాదాలతో హోరెత్తించారు. ధర్నా వద్ద మానుకోట ప్రసాద్‌తో పాటు పలువురు కళాకారులు కాంగ్రెస్ సర్కారు విధ్వంస కాండపై పాటలు పాడి ఆ పార్టీని ఎండగట్టారు.

దారి పొడవునా నీరాజనాలు

నల్లగొండ మహా ధర్నాకు వస్తున్న కేటీఆర్‌కు చౌటుప్పల్ నుంచే బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. నల్లగొండ వరకు దారి పొడువునా చేతులు ఊపుతూ నీరాజనాలు పలికారు. పలుచోట్ల ప్రజలకు కేటీఆర్ కరచాలనం అందించారు. ఆయనతో ఫొటోలు దిగేందుకు పోటీ పడ్డారు. చిట్యాల మండలం పెద్దకాపర్తిలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి కేటీఆర్ బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు.

పెద్దకాపర్తిలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన కేటీఆర్

పెద్దకాపర్తిలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న కేటీఆర్, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి, బీఆర్ఎస్ నేత దూదిమెట్ల

చిట్యాల, జనవరి 28 : నల్లగొండలో జరిగిన రైతు ధర్నాలో పాల్గొనటానికి వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విజ్ఞప్తి మేరకు పెద్దకాపర్తిలో ఆగి బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. జాతీయ రహదారి నుంచి సర్వీసు రోడ్డు ప్రారంభం నుంచి గ్రామానికి వెళ్లే దారి వద్ద గల పార్టీ దిమ్మె వరకు కేటీఆర్ కాన్వాయ్ వచ్చింది. మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కేటీఆర్ రాకకు ముందు అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. మాజీ మంత్రి మహమూద్ అలీ కూడా ఆగారు. కార్యక్రమంలో యువ నాయకుడు చిరుమర్తి మనోజ్, బీఆర్ఎస్ నాయకులు కొలను వెంకటేశ్, జడల ఆదిమల్లయ్య, కిష్టయ్య, యాదగిరి, రాజు, రమేశ్ రెడ్డి, బలరాం, సత్తిరెడ్డి, నాగరాజురెడ్డి, సత్తయ్య, రమణారెడ్డి పాల్గొన్నారు.

చిట్యాల : రైతు ధర్నా అనంతరం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణంలో కేటీఆర్ మార్గమధ్యంలో పెద్దకాపర్తిలోని విలేజ్ ఆర్గానిక్ హోటల్ వద్ద కాసేపు ఆగారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలు, నాయకులను ఆప్యాయంగా పలకరించారు.

దొంగల చేతివాటం

నీలగిరి, జనవరి 28 : బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో రైతులు, ప్రజలు, కార్యకర్తలు కిక్కిరియడంతో మహారాష్ట్రకు చెందిన దొంగల ముఠా చేతివాటం చూపారు. ఆరుగురి మెడలోని బంగారు గొలుసులు, ఇద్దరి సెల్ ఫోన్లు, ఒకరి పర్సును లాక్కొన్ని పరారయ్యారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సెల్‌ఫోన్‌ను సైతం చోరీ చేయడం గమనార్హం. ఎన్జీ కళాశాల వద్ద కార్యకర్తలు ఒక్కసారిగా కేటీఆర్ దగ్గరికి తోసుకొస్తున్న క్రమంలో చోరీకి పాల్పడుతున్న ఒక వ్యక్తిని నల్లగొండ వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మిగతావారు పారిపోయారు. వీరంతా మహారాష్ట్రకు చెందిన వాళ్లుగా గుర్తించారు. ఆరుగురు దొంగలు కారులో హైదరాబాద్ నుంచి రాగా అందులో ఒకరు పోలీసులకు దొరికాడు. వీరిపై హైదరాబాద్‌లో పలు కేసులున్నట్లు గుర్తించారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, సభలు, సమావేశాలు, ఉత్సవాలు, జాతర్లకు టీమ్‌గా వెళ్లి చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. నల్లగొండలో మంగళవారం 6 బంగారు గొలుసులు, రెండు సెల్ ఫోన్లు, ఒక పర్సు చోరీకి గురైనట్లు నల్లగొండ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. వీరేకాకుండా మరికొంత మంది కూడా వస్తువులు, పర్సులు పోగొట్టుకున్నట్లు సమాచారం. పరారైన నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు

అలరించిన ధూమ్ ధామ్

బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో మనుకొండ ప్రసాద్, మద్దెల సందీప్ ఆధ్వర్యంలో వరంగల్ బృందం 20 మంది కళాకారులతో నిర్వహించిన ధూమ్ ధామ్ ఆటపాట కార్యకర్తలను అకట్టుకుంది. కళాకారులు పాటలు బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్‌ను పెంచింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
★I, MAHESH JAMMIDI, S/o. Yella Reddy, R/o. H.No. 2-31, Revanpally Village, Pochampally Mandal, Yadadri Bhuvanagiri District, Telangana-508 284. Changed My Name from MAHESH JAMMIDI to JEMMADI MAHENDAR REDDY, S/o. Jemmadi Yella Reddy.
NT-329066

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తొలుపులి : 9182777638

హాలియా నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బైక్‌పై నల్లగొండ ధర్నాకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

మునుగోడు : మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నాకు తరలివెళ్తున్న నియోజకవర్గ రైతులు, బీఆర్ఎస్ నాయకులు

కట్టంగూర్ : రైతు మహాధర్నాకు ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

గనార్కట్‌పల్లి : నల్లగొండ రైతు మహా ధర్నాకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

శాలిగౌరారం : ఆకారం నుంచి మహాధర్నాకు బైకులపై వెళ్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్, నాయకులు

కొండమల్లేపల్లి నుంచి తరలి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

చందంపేట నుంచి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

పీఏపల్లి మండల కేంద్రం నుంచి ధర్నాకు తరలివెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

వేములపల్లి : మండలం నుంచి నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహా ధర్నాకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

దారులన్నీ గులాబీమయం

- నల్లగొండలో బీఆర్ఎస్ రైతుధర్నాకు తరలిన రైతులు
- హాలియా నుంచి కార్యకర్తలతో కలిసి బైక్‌పై వచ్చిన మాజీ ఎమ్మెల్యే భగత్

కట్టంగూర్, జనవరి 28 : కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రైతు మోసాలపై మంగళవారం నల్లగొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మహాధర్నాకు మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. వారిలో మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు, పోగుల నర్సింహ, వడ్డె సైదిరెడ్డి, గడుసు కోటిరెడ్డి, పనస సైదులు, చిట్యాల రాజిరెడ్డి, ముప్పిడి యాదయ్య, పోతరాజు నగేశ్, ఊట్కూరి ఏడుకొండలు ఉన్నారు.

- శాలిగౌరారం : మండలం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, కట్టా వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్‌బాబు, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు కల్లూరి నాగరాజుగౌడ్, జెర్రిపోతుల చంద్రమౌళిగౌడ్, అక్కెనపెల్లి శ్రీరాములు, దాసరి వెంకన్న, పున్నమినాగులు మహాధర్నాకు వెళ్లారు.
- కేతేపల్లి : మండలం నుంచి పార్టీ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, నాయకులు బంటు మహేందర్, బి.సురేశ్, కె.సైదిరెడ్డి, ఆర్.సైదులుగౌడ్, తదితరులు తరలి వెళ్లారు.
- కొండమల్లేపల్లి : మండలం నుంచి రైతు బంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, మండల యువజన అధ్యక్షుడు రమావత్ తులసీరాం నాయక్, మాజీ సర్పంచ్ జబ్బు యాదయ్య, పెద్దిశెట్టి సత్యనారయణ, దాచేపల్లి నరేందర్, శేఖర్‌యాదవ్ వెళ్లారు.
- చందంపేట(దేవరకొండ) /పెద్దఅడిశర్లపల్లి : చందంపేట మండలం నుంచి మాజీ జడ్పీటీసీ సలహాదారుడు రమావత్ మోహన్ కృష్ణ, మాజీ జడ్పటీసీ బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు మండల ప్రధాన కార్యదర్శి గోసుల శివ, సత్యనారాయణగౌడ్, తరి గోవర్ధన్, శంకర్‌నాయక్, బలరాం, గోపాల్ రమేశ్, జబ్బు తిరుపతయ్య, తిరుపతిరావు, కేతావత్ హరి, గోపాల్‌నాయక్ పాల్గొన్నారు. పెద్దఅడిశర్లపల్లి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి ఆధ్వర్యంలో రైతులు ధర్నాకు తరిలారు.
- మర్రిగూడ : మండలం నుంచి మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశ్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి వెంకట రమణారెడ్డి, అయిలీ లక్ష్మీనర్సింహాగౌడ్, మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, నాయకులు వెళ్లారు.
- మర్రిగూడ(నాంపల్లి) : నాంపల్లి మండలం నుంచి పార్టీ మండలాధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు, నాయకులు పోగుల వెంకట్‌రెడ్డి, ఇట్టం వెంకట్‌రెడ్డి, కడారి శ్రీశైలం యాదవ్, మాజీ సర్పంచ్‌లు బాషిపాక రాములు, కారింగు నర్సింహ, రవినాయక్, నాగులవంచ శ్రీలత, మాజీ ఎంపీటీసీ సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సహకార చైర్మన్ నక్క చంద్రశేఖర్ వెళ్లారు.
- మునుగోడు : మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహాధర్నాకు మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.
- హాలియా : మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ హాలియాలో పార్టీ జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ ఎమ్మెల్యే కూడా బైక్‌పై ర్యాలీగా నల్లగొండకు తరలివెళ్లారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు, రవినాయక్, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్ పట్టణాధ్యక్షుడు వడ్డె సతీశ్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, నిడమనూరు ఎంపీపీ సలహాదారుడు బోల్లం రవి, యూత్ అధ్యక్షుడు సైదాచారి, నాయకులున్నారు.
- త్రిపురారం : మండలం నుంచి బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి, నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, మండల ప్రధాన కార్యదర్శులు పామోజు వెంకటాచారి, వనజ, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్, జంగిలి శ్రీనివాస్, దైద రవి, గుండెబోయిన వెంకన్న యాదవ్, సుశీల్‌నాయక్ వెళ్లారు.

మాడ్గులపల్లి : నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మర్రిగూడ మండలం నుంచి బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు తరలి వెళ్తున్న నాయకులు

నాంపల్లి మండలం నుంచి..

నిడమనూరు నుంచి మహాధర్నాకు వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

గుర్రంపోడులో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి

నల్లగొండ రైతు మహాధర్నాకు బయల్దేరుతున్న త్రిపురారం మండల బీఆర్ఎస్ నాయకులు

వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

పెద్దవూర : గురుకుల పాఠశాలలో టాయిలెట్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

పెద్దవూర, జనవరి 28: సంక్షేమ వసతిగృహాలు, కేజీబీవీలు, గురుకుల పాఠశాలల్లోని స్టోర్ రూమ్‌తోపాటు కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మండల కేంద్రంలోని బాలికల గిరిజన సంక్షేమ వసతిగృహాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహంలోని స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి పరిశుభ్రత లేకపోవడంతో స్టోర్ ఇన్‌చార్జిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు కేటాయించిన మంచాలపై పరుపులు లేకపోవడంపై తన దృష్టికి ఎందుకు తేలేదని వార్డెన్‌ను ప్రశ్నించారు. అంతకుముందు స్థానిక పీహెచ్‌సీని తనిఖీ చేశారు. నూతన పీహెచ్‌సీ భవన నిర్మాణాన్ని మార్చి లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆమె వెంట తాసీల్దార్ సరోజిని ఉన్నారు.

ప్రభుత్వ దవాఖానల్లోనే మెరుగైన వైద్య సేవలు : కలెక్టర్

నందికొండ : కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ దవాఖానల్లో వైద్యం అందుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నందికొండ హిల్‌కాలనీ కమలా నెహ్రూ ఏరియా దవాఖానను మంగళవారం ఆమె సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఈ దవాఖానకు ఏండ్ల చరిత్ర ఉందని, దివంగత ప్రధాని నెహ్రూ పాలనలో శంకుస్థాపన చేసి, ఇందిరగాంధీ ప్రారంభించిన దవాఖానకు ఎంతో ప్రాముఖ్యత ఉందని గుర్తు చేశారు. పాత దవాఖాన శిలాఫలకం వద్ద ఫొటో దిగారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ భానుప్రసాద్, ఎమ్మార్వో సరోజ పావని, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్లు పాల్గొన్నారు.

యూరియాను బ్లాక్‌లో విక్రయిస్తే లైసెన్స్ రద్దు : కలెక్టర్

నల్లగొండ సిటీ : జిల్లాలో ఫర్టిలైజర్ దుకాణాదారులు యూరియా కృతిమ కొరత సృష్టించి, బ్లాక్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్ రద్దు చేస్తామని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. కనగల్ మండల కేంద్రంలో మంగళవారం ఆమె ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా సరఫరాలో వ్యవసాయాధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కనగల్ జడ్పీ హెచ్‌ఎస్, పీహెచ్‌సీని సందర్శించారు. ఆమె వెంట తాసీల్దార్ పద్మ, వైద్యాధికారి రామకృష్ణ ఉన్నారు.

క్వాలిటీ శాంపిల్ తో క్షయను నిర్ధారించాలి

- డాక్టర్ కె. కల్యాణ్‌చక్రవర్తి

క్షయ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న క్షయ నివారణ జిల్లా అధికారి కల్యాణ్‌చక్రవర్తి

నకిరేకల్, జనవరి 28 : క్షయ వ్యాధి నిర్ధారణకు రోగుల క్వాలిటీ తెమడను మాత్రమే పరీక్షించాలని క్షయ నివారణ జిల్లా అధికారి డాక్టర్ కె. కల్యాణ్‌చక్రవర్తి సూచించారు. నకిరేకల్ ప్రభుత్వ ఏరియా దవాఖానలో గల అత్యాధునిక క్షయ నిర్ధారణ (తెమడ) పరీక్షా కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఉమ్మితో కాకుండా కఫం(తెమడ)ను పరీక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఉమ్మితో చేస్తే ఫలితం ఉండదన్నారు. ఆయన వెంట సీనియర్ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్(ఎస్‌టీఎస్)యాసారపు రామకృష్ణ, టీబీ జిల్లా ఫార్మాసిస్ట్ రఘురాంరెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ గోవర్ధన్ ఉన్నారు.

పాఠశాలలో కంప్యూటర్ల ఏర్పాటుకు ఆర్థిక సాయం

మాడ్గులపల్లి, జనవరి 28 : మండలంలోని చర్లగూడెం గ్రామానికి చెందిన గోలి లింగారెడ్డి కుమారుడు సందీప్‌రెడ్డి ఆగ మోత్కూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో రెండు కంప్యూటర్ల ఏర్పాటుకు రూ.1.25లక్షల చెక్కును మంగళవారం పాఠశాల హెచ్ఎం వినోద్‌కుమార్‌కు అందించారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు యువత ఉత్సాహం

అడుగడుగునా నీరాజనం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మహాధర్నాకు వస్తుండగా ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. అదే విధంగా ఉమ్మడి జిల్లా నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ధర్నాను విజయవంతం చేశారు.

మహాధర్నాలో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల

రైతు మహాధర్నాలో పాల్గొన్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు క్యామ మల్లేశ్, రాకేశ్‌రెడ్డి

రైతు ధర్నా వద్ద బీఆర్ఎస్ నాయకులతో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్

కళాకారుల ఆటాపాట

మహాధర్నాకు హాజరైన నల్లగొండ మహిళా నాయకులు

అబార్షన్‌లకు కచ్చితమైన కారణం ఉండాలి : డీఎంహెచ్‌ఓ

మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

నీలగిరి, జనవరి 28 : అసుపత్రుల్లో జరిగే అబార్షన్‌లకు కచ్చితమైన కారణం ఉండాలని, ఇష్టానుసారంగా చేస్తే చర్యలు తప్పవని డీఎంహెచ్‌ఓ డా.పుట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో పీసీపీఎన్‌డీటీ యాక్ట్‌పై సలహా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల గైనకాలజీ హెచ్‌ఓడీ డా.స్వరూ పారాణీ, డాక్టర్ స్రవంతి, ఎంసీహెచ్ పీఓ డాక్టర్ అరుంధతి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఉన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు : తాసీల్దార్

మిర్యాలగూడ రూరల్, జనవరి 28 : ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ హరిబాబు హెచ్చరించారు. మండలం పరిధిలోని రాయినిపాలెం, సుబ్బారెడ్డిగూడెం, ఆలగడప గ్రామాల్లోని ప్రభుత్వ భూములను మంగళవారం ఆయన సర్వే చేసి హద్దులు నిర్ణయించారు. ఆయన వెంట ఆర్ఐ సత్యనారాయణ, సర్వేయర్ ఖాద్రి ఉన్నారు.